కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 01 డిసెంబర్ 2023 8 పేజీలు

## స్ట్రాంగ్ రూమ్ సెంటర్ వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

సూర్య, జగిత్యాల



(వివరాలు 2లో)

# ముగిసిన పోలింగ్.... అంతా ప్రశాంతం...





- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు..
- అభ్యర్థుల్లో నెలకొన్న ఉత్కంఠ...
- ఎగ్జిట్ పోల్స్.... ఎగ్జాట్ అవుతాయా...

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

2లో



### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన

## పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

సూర్య, వీణవంక



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామాల్లోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, వాటి భద్రత కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది, పోలింగ్ ప్రక్రియను స్వయంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి (ఐపిఎస్) పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం అద్భుత ప్రగతి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అసెంబ్లి ఎన్నికల సందర్భంగా జిల్లాయంత్రాంగం తరపున చేపట్టిన స్వీప్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. అసెంబ్లి ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను, పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద పాఠశాలలోని 333, 334, స్వశక్తి కళాశాలలోని మోడల్ పోలింగ్ కేంద్రాలు 311,312, 313, కెడిసిసి బ్యాంకు లో ఏర్పాటు చేసిన 144, 145, సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలోని 189, 190, 191 పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సమయంలో తమ ఓటుహక్కును వినియో గించుకున్న థర్డ్ జెండర్లతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఓటు హక్కును



(వివరాలు 2లో)

# ముగిసిన పోలింగ్.. అంతా ప్రశాంతం..

**- డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు.. - అభ్యర్థుల్లో నెలకొన్న ఉత్కంఠ... - ఎగ్జిట్ పోల్స్.... ఎగ్జాట్ అవుతాయా...**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం సిబ్బంది పోలింగ్ ప్రారంభించారు . ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు తమ ఓటును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేసి వారు ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. పలుచోట్ల చివరి నిమిషంలో పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు తీరారు. సమయం దాటిన తర్వాత వచ్చిన వారిని అధికారులు ఓటు వేయడానికి అనుమతించలేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు 63.94 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో మాత్రం సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగిసింది.డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది దీంతో ఆయా స్థానాల్లో పోటీపడుతున్న అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎవరికి వారే తమ గెలుపు దిమాను వ్యక్తం చేస్తున్నారు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు ఐదు రాష్ట్రాల నుండి వచ్చిన బలగాలు పటిష్ట భద్రతను కల్పించాయి డిసెంబర్ 3న తెలంగాణతో పాటు మిజోరం రాజస్థాన్ మధ్యప్రదేశ్ చత్తీస్ఘడ్ రాష్ట్రాల ఫలితాలు వెలువడనున్నాయి.

**ఎగ్జిట్ పోల్స్... ఎగ్జాట్ అవుతాయా....**

తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానాలకు గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఓటర్ల తీర్పు ఈవీయంలో నిక్షిప్తమై ఉంది. దీంతో ప్రజా తీర్పు పై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. వివిధ సర్వే సంస్థలు తెలిపిన ఫలితాలతో అభ్యర్థులలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎన్నికల పోరులో గెలిచేది ఎవరు.. కేసీఆర్ హైట్రిక్ కొడతాడా... లేక తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారా..! అన్నది తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సిందే కాగా వివిధ ఎగ్జిట్ పోల్ సర్వే సంస్థలు పరిశీలిస్తే మెజారిటీ సర్వే సంస్థలు తెలంగాణాలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అంటున్నాయి.. కానీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి తామే వస్తామని బిఆర్ఎస్ నేతలు అంటున్నారు... మరి ఎగ్జిట్ పోల్స్... ఎగ్జాట్ అవుతాయా అనేది తెలవాలంటే డిసెంబర్ 3 దాకా వేచి చూడాల్సిందే....

## సీనియర్ సిటీజేన్స్ ఓటింగ్ అత్యధిక శాతం.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ లో అత్యధిక ఓటింగ్ శాతం 73.54 శాతం కాగా అందులో కేవలం సీనియర్ సిటీజేన్స్ (వయోవృద్ధుల) ఓటింగ్ శాతం చూస్తే 90 శాతం పైగా పోలు కావడం,ఇంకా పది శాతం లో కొందరు ఆస్పత్రుల్లో,మరికొందరు యాత్రలు,ఇతర నగరాలు,విదేశాల్లో తమ కొడుకుల వద్ద ఉండడం జరిగినట్లు తమ సర్వేలో గుర్తించామని, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తీసుకున్న ప్రత్యేక సౌకర్యాలు, పకడ్బందీ ఏర్పాట్లే కారణమని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.80 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఎన్నికల కమిషన్ ఇంటి నుంచే ఓటు వేసే సోకర్యం కల్పించడం తో 100 శాతం నడవలేని వృద్ధులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.అంతే కాక పోలింగ్ రోజున వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం, దివ్యంగులకు, మహిళలకు, యువతీ యువకులకు ప్రత్యేక భూత్ లు ఏర్పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు,అలాగే కలెక్టర్ సూచనల మేరకు మా సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ ప్రతినిధులచే అవగాహన సమావేశాలు,ఇంటిటా ఓటింగ్ పై అవగాహన చేయడం వంటి కార్యక్రమాలు అత్యధిక ఓటింగ్ శాతం పెంపుకు దోహద పడ్డాయని,ఓటింగ్ అత్యధిక శాతం పెంపు పట్ల కలెక్టర్,రిటర్నింగ్ అధికారులకు,ఎన్నికల అధికారులకు తమ అస్సోసియేషన్ తరపున హరి ఆశోక్ కుమార్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వ నాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి ఆశోక్ రావు, నారాయణ,సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు పంపిణీ చేస్తున్నారంటు ఇరు పార్టీల మధ్య ఘర్షణ

**సూర్య ముస్తాబాద్**



బిఆర్ఎస్ నాయకులు పోలింగ్ జరుగుతుండగా పైసల పంపిణీ చేస్తున్నారని బిజెపి,కాంగ్రెస్ నేతలు గొడవకు దిగిన ఘటన అవునూర్ గ్రామంలో నెలకొంది. గురువారం రోజున అవునూర్ గ్రామములో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు పంచుతున్నారానీ గుర్తించిన బీజేపీ నాయకులు బిఆర్ఎస్ నాయకుల వద్ద నుండి 6580 నగదును స్వాధీనం చేసుకుని పోలీసులకు పిర్యాదు చేశారు.దానిని వెంటనే విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు కన్పిస్తోంది

**- 80శాతం ప్రజలు కేసీఆర్ సర్కార్‌నే కోరుకుంటాండ్లు**
**- ప్రచారంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా**
**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

**సూర్య మంథని రూరల్**



అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నట్లు కన్పిస్తోందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మంథని మండలం వెంకటాపూర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉదయం నుంచి నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో జరిగిన సరళి పరిశీలిస్తే ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే ఆదరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే 80శాతం ప్రజలు కేసీఆర్ సర్కార్‌ను కోరుకుంటూ తనను ఆశీర్వదిస్తున్నారని ఆయన తెలిపారు. ఐదేండ్లు దూరం చేసుకున్నామని, ఈసారి కాపాడుకోవాలనే మంథనినియోజకవర్గ ప్రజలు గొప్పగా ఆలోచన చేసి కారు గుర్తుకు ఓట్లు వేస్తున్నట్లు తెలుస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతానని, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలంతా వందశాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రంలో చైతన్యం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా మహిళలు పెద్ద ఎత్తున వచ్చి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు.గ్రామ కార్యదర్శి శ్రీహరి,బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాలను సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఓటర్ల ను ఆకట్టుకునే విధంగా అలంకరించారు.గ్రామంలో మొత్తం 736 మంది ఓటర్లు ఉండగా,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.దీనిలో 257 మంది పురుషులు,344 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.మహిళా పోలింగ్ కేంద్ర ఏర్పాటు తో పోలింగ్ శాతం పెరిగినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీహరి తెలిపారు.

## వరి మోస్తూ గుండెపోటుతో రైతు మృతి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ ప్రాంతానికి చెందిన రాపెల్లి రాజయ్య 65 వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. వరి కోసే క్రమంలో హార్వెస్టర్ పొలంలో దిగబడి కోయకుండా మిగిలి ఉన్న వరిని కోసి, ఒడ్డుకు మోసే క్రమంలో గుండెపోటు వచ్చి ఒడ్డు మీద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కనక లక్ష్మి, కొడుకు కూతురు ఉన్నారు.

## ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం అద్భుత ప్రగతి

(మొదటి పేజి తరువాయి)

కల్పించినందుకు థర్డ్ జెండర్లు జిల్లా కలెక్టర్ కు, యంత్రాగానికి కృతజ్ఞతలను తెలియజేశారు. అంతకు ముందు స్వశక్తి కళాశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లు ఓటు వేసిన తరువాత వివిపాట్ లో స్లీప్ ను పరిశీలించుకోవాల్సిందిగా తెలియజేయాలన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, మెప్మాపిడి రవీందర్, డిడబ్ల్యూఓ సరస్వతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్స్

**సూర్య జగిత్యాల**



జగిత్యాలలో టాన్స్‌జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో 45 మంది ట్రాన్స్ జెండర్స్ ఉండగా అందరు ఓటు వేసినట్లు వారు తెలిపారు. కోరుట్లలో 10 మంది, జగిత్యాలో 15 మంది, ధర్మపురిలో 20 మంది ఓటు వేసిన వారిలో ఉన్నారు. ఎన్నికల కమిషన్ తమకు ఓటు హక్కు కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు.

## సిరిసిల్లలో ఓటు వేసిన కలెక్టర్ దంపతులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.

## మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు

**సూర్య - కథలాపూర్**



చట్ట సభల్లో ఓటు వేసి పాలు పంచుకుంటున్నందుకు సంతోషంగా ఉందని మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకుటున్న యువతులు పేర్కొన్నారు.ఒక మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు మాకు ఈ ఎన్నికలు మంచి అవకాశమని, దానికోసమే హైదరాబాద్ నుండి పలు మా గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకుటున్నామని తెలిపారు

## స్ట్రాంగ్ రూమ్ సెంటర్ వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**సూర్య జగిత్యాల**

జిల్లాలోని వి ఆర్ కే కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవీఎం ల భద్రతకై నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాలులవద్ద పూర్తిస్థాయిలో అవసరమయిన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని తెలిపారు. వీటి భధ్రతకై కేంద్ర సాయుధ బలగాలని కేటాయించామన్నారు. విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేసారు. ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు.





# ప్రశాంతంగా హుజురాబాద్ ఎన్నికలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 305 పోలింగ్ బూత్ లు ఉండగా సాయంత్రం ఐదు గంటల వరకు 70.23% పోలింగ్ జరిగినట్టు అధికార వర్గాలు తెలిపాయి. కాగా 5 గంటల వరకు లైన్ లో ఉన్న వారికి ఓటు వేయడానికి అధికారుల అవకాశం ఇవ్వడంతో రాత్రి ఆరున్నర వరకు కూడా పోలింగ్ జరుగుతూనే ఉంది. హుజురాబాద్ నియోజకవర్గంలో మొదటి రెండు గంటల వరకు కేవలం 5.63% పోలింగ్ జరిగింది. 11 గంటల వరకు 18.03% పోలింగ్ నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 41.40% పోలింగ్ జరగగా, మూడు గంటల వరకు 55.71% పోలింగ్ జరగగా సాయంత్రం 5 గంటల వరకు 70.23 % జరిగినట్లు అధికారులు తెలిపారు. కాగా పోలింగ్ సమయం ముగిసే వరకు పోలింగ్ బూత్ లలో వందలాది మంది ఉండడంతో అధికారులు వారికి ఓటు వేయడానికి అవకాశం ఇచ్చారు. దీంతో రెండు, సుమారు రెండు గంటల పాటు పోలింగ్ జరిగే అవకాశం కనబడుతుంది. సాయంత్రం జరిగే ఓటింగ్ వల్ల పోలింగ్ శాతం పెరగడమే కాకుండా అభ్యర్థుల గెలుపోవటములపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని పోలీసు వర్గాలు తెలిపాయి.

## ఓటు వేసిన ప్రముఖులు....

హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కులు వినియోగించుకున్నారు. వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి హిమ్మత్ నగర్ గ్రామంలో, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, సింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు హుస్నాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి వి. సతీష్ బాబు, కమలాపూర్ మండల



కేంద్రంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్ రావు లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ లోని బాలికల ఉన్నత పాఠశాలను మోడల్ పోలింగ్ స్టేషన్ గా అందంగా రూపొందించారు. చాలా మంది ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ముందు ఫోటోలు దిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

**సూర్య, హుజురాబాద్**

ప్రజా చైతన్యం ఎక్కువగా కలిగిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన హుజురాబాద్ శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ మాత్రం మందకోడిగా సాగింది. ఓటు వేయడానికి ప్రజలు పోలింగ్ బూత్ కు రావడానికి కొంత నిరాసక్తత కనబడింది. అందువల్ల ఉదయం 9 గంటల వరకు కేవలం 5.63 శాతమే పోలింగ్ జరగడం నిదర్శనం. 11 గంటల వరకు 18.03 శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు అది కాస్త 41.40 శాతం కు చేరింది. మూడు గంటల వరకు కొంత మెరుగ్గా 55.71 శాతం పోలవ్వగా సాయంత్రం ఐదు గంటల వరకు 70.23 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. కాగా 5 లోపు చాలా మంది ఓటర్లు ఓటు వేయడానికి లోపల ఉండటంతో వారు ఓటు వేసిన తర్వాత పోలింగ్ శాతం మారే అవకాశం ఉంది. అయితే ఈసారి కొత్తగా ఓటు హక్కు వచ్చిన చాలామంది పిల్లలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ బూతులకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగాపూర్ గ్రామంలో ఏడు రోజుల తన పసి బాబుతో సునీత అనే బాలింత ఓటు హక్కు వినియోగించుకోగా, ప్రతాపవాడలోని వికలాంగుడైన అబ్దుల్లా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. దివ్యాంగుల కోసం 169 ప్రాంతాల్లో వీల్ చైర్లను ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. హుజురాబాద్ పట్టణంలో ముగ్గురు హిజ్రాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఉప ఎన్నికల్లో 86.92 శాతం పోలింగ్ జరగగా ఈసారి మాత్రం ఆ స్థాయిలో పోలింగ్ జరగలేదు. పోలింగ్ లో మార్పు రావడంతో ఫలితాల్లో కూడా మార్పు వచ్చే అవకాశం ఉంది.

## జమ్మికుంట లో ప్రశాంతంగా పోలింగ్

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా గురువారం అసెంబ్లీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది జమ్మికుంట పట్టణంలో కాస్త మందకోడిగా పోలింగ్ జరిగింది మండలంలోని గ్రామాలలో ఉదయం నుండే ఓటర్లు క్యూ లైన్ లో బారులు తీరి నిలబడ్డారు గ్రామీణ ప్రాంతాలలో ఓట్లు వేయడానికి ప్రజలు ఉత్సాహంగా పోలింగ్ బూత్ ల కు తరలివచ్చారు జమ్మికుంట పట్టణంలో డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్ కొత్తపల్లి మోత్కుల గూడెం అబాది జమ్మికుంట ధర్మారం రామన్నపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో పట్టణ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు జమ్మికుంట తాసిల్దార్ రజిత మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు అందించారు. జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో తమకు ఓ పార్టీకి చెందిన డబ్బు అందలేదని ఓటర్లు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయగా స్థానికులు వారికి నచ్చజెప్పి వారిని ఓటింగ్ కు పంపించారు.

**సూర్య ఇల్లందకుంట:**

హుజురాబాద్ నియోజవర్గం అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి ఇల్లందకుంట మండలంలో అన్ని గ్రామాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు యువకులు వృద్ధులు అందరూ స్వచ్ఛందంగా తమ ఓటును వినియోగించుకోవాలనే సంకల్పంతో పోలింగ్ బూతుల వద్ద క్యూ లైన్ పాటించి హక్కులు వినియోగించుకున్నారు గ్రామాలలో యువకులు నిరుద్యోగులు అత్యధికంగా పాల్గొని నచ్చిన వారికి ఓటు వేసి సద్వినియోగం చేసుకున్నారు ఇల్లందకుంట శ్రీరాములపల్లి కనగర్తి గ్రామాలలో సాయంత్రం ఏడున్నర గంటల వరకు ఓటింగ్ కొనసాగింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని శాఖల అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని సక్రమంగా విధులు నిర్వహించారు










జగిత్యాల వాణి నగర్ లోని ఓ ప్రైవేటు కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో క్రిక్కిరిసిన ఓటర్లు


పాలాస పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన 105 సంవత్సరాల వృద్ధురాలు రుక్కమ్మ


సూర్య జగిత్యాల

# జిల్లాలో 74.54 పోలింగ్ శాతం నమోదు




జగిత్యాల పాత బస్ స్టాండ్ సమీపంలోని మహిళా జూనియర్ కళాశాలలో క్యూ లైన్లో మహిళా ఓటర్లు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల్లో 74.54 పోలింగ్ శాతం నమోదైంది. ఉదయం 9 గంటలకు కోరుట్ల 11.83, జగిత్యాల 11.74, ధర్మపురి 8.8 మొత్తం 10.82 శాతం నమోదు అయ్యింది. మధాహ్నం 11 గంటలకు కోరుట్ల 23.02, జగిత్యాల 23.15, ధర్మపురి 21.3 మొత్తం 22.50 శాతం నమోదు అయ్యింది. మధ్యాహ్నం 1 గంటకు కోరుట్ల. 46.14, జగిత్యాల 46.57, ధర్మపురి 45.7, మొత్తం 46.14 శాతం పోలింగ్ శాతం నమోదైంది. 3 గంటలకు కోరుట్ల 56.17, జగిత్యాల 57.28, ధర్మపురి 62.66, మొత్తం 58.64 శాతం, సాయంత్రం 5 గంటలకు కోరుట్ల 73.68, జగిత్యాల 73.54, ధర్మపురి 77.5, మొత్తం 74.87 శాతం గా పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ధర్మపురి నియోజకవర్గంలో మధ్యాహ్నం వరకు తక్కువగా నమోదైన పోలింగ్ సాయంత్రానికి ఒక్కసారిగా పెరిగింది.


ఓటు వేసిన బిజెపి అభ్యర్థి డా. బోగ శ్రావణి


ఓటు వేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా


ఓటును వినియోగించుకున్న యువత


ఓటు వేయడానికి క్యూ లైన్ లో వేచి చేస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ


తిప్పాయపల్లి గ్రామం లో తొలి సారి ఓటు వేసిన యువకులు


మొదటి సారిగా ఓటును వినియోగించుకున్న యువత


మాదాపూర్ లో ఓటు వినియోగించుకోవడానికి వేచి ఉన్న ఓటర్లు


ఓటు వేసిన వృద్ధురాలు


ఓటు వేయడానికి వీల్ చైర్ లో వెళుతున్న వృద్ధురాలు


ఓటు వేసిన జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు



తిమ్మాయిపల్లి లో మొదటిసారి ఓటు వేసిన యువకులు


గొల్లపెల్లి మండల కేంద్రంలో ఐదు గంటల తర్వాత బార్లు తీరిన ఓటర్లు


ఐలాపూర్ లో ఓటు వినియోగించుకోవడానికి లైన్లో వేచి ఉన్న ఓటర్లు







సూర్య పెద్దపల్లి

# ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. సాయంత్రం ఐదు గంటల వరకు 70 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వికలాంగుల కోసం వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు. నూతన ఓటర్లు ఆనందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**సూర్య-పెద్దపల్లి టౌన్ :**

పెద్దపల్లి జూనియర్ కళాశాల లో ప్రజలు రాత్రి వరకు ఓట్లు వేసేందుకు బారులు తీరారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి . పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మోహరించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు వికలాంగుల కోసం వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు.పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ లోని మిషన్ హై స్కూల్ సెంటర్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. భార్య దాసరి పుష్పలతా రెడ్డి,తనయుడు - కోడలు మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా - ప్రశాంత్ రెడ్డి లతో కలిసి ఆయన ఓటుని వేశారు. పెద్దపల్లి పట్టణం శాంతినగర్ లోని పోలింగ్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

**సూర్య - సుల్తానాబాద్**

పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి గాను గురువారం జరిగిన సాధారణ ఎన్నికల్లో సుల్తానాబాద్ మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గం.లకు నుండి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరారు. మండలంలోని అయా పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఏసీపి ఎడ్ల మహేష్, సిఐ జగదీష్,, ఎస్సై విజేందర్, వినీతలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఓ పోలీస్ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను చెప్తున్నాడని ఆరోపిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి జానీ, కార్యకర్తలు గొడవకు దిగారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో సమయానికి వీల్ చైర్ అందడం లేదని గొడవ చేసారు. సుల్తానాబాద్ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి, బిజేపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్ లు సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతి యువకులు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## రామగుండంలో 66.83 శాతం పోలింగ్

**సూర్య-గోదావరిఖని:**


రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికల్లో 66.83 శాతం పోలింగ్ నమోదైనట్లు ఇక్కడి ఎన్నికల అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,21,019 మంది ఓటర్లు ఉండగా 66.83 శాతం మాత్రమే పోలింగ్ నమోదు కావడంతో ఎన్నికలపై ప్రజలు పెద్దగా ఆసక్తి కనపరచలేదనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఉదయం ప్రారంభమైన పోలింగ్ కాస్త మందకొడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పుంజుకుంది. అసలు విషయానికి వస్తే రామగుండం నియోజకవర్గంలో భారీగా ఓటర్లకు డబ్బులు పంపిణీ జరుగుతుందనే ప్రచారానికి గండిపడడం, ఒక జాతీయ పార్టీకి సంబంధించిన వారు మాత్రమే ఓటర్లను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నం చేయగా, అధికార పార్టీ మాత్రం ప్రజలే స్వచ్ఛందంగా తమకు ఓటు వేస్తారనే ధీమాను వ్యక్తం చేయడం కనిపించింది. దీంతో ప్రజలు మొదట కొంత ఎన్నికల్లో పాల్గొనేందుకు అనాసక్తి ప్రదర్శించినప్పటికీ, ఆ తర్వాత స్వచ్ఛందంగా పోలింగ్ స్టేషన్లకు రావడం, 50 శాతం కూడా దాటదు అనుకున్న పోలింగ్ శాతం 66.83 శాతానికి చేరుకోవడం కనిపించింది. పోలింగ్ సరళిని పరిశీలించినట్లయితే ఉదయం 9 గంటల వరకు 9.1 శాతం, 11 గంటల వరకు 22.19 శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 38.79 శాతం, మూడు గంటల సమయానికి 49.36 పోలింగ్ నమోదు కావడం జరిగింది. ఇదిలా ఉండగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఇక్కడి పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పటిష్టమైన పోలీసు బందోబస్తు చేపట్టారు. పోలింగ్ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆమె ప్రత్యేకంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీ సమేతంగా గోదావరిఖనిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



వృద్ధులను వీల్ చైర్ లో తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది



ఓటు వేసేందుకు వృద్ధురాలిని విల్ చైర్ లో తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది

















# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## - సాయంత్రం 05.00 గంటల వరకూ సిరిసిల్ల నియోజకవర్గంలో 73.42 శాతం
## - వేములవాడ నియోజకవర్గంలో 70.17 శాతం పోలింగ్
## - సాయంత్రం 05.00 గంటల లోపు క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం



నిమ్మపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న శతాధిక వృద్ధుడు 101 విక్కుర్తి నర్సయ్య....

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా జరిగింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 05.00 గంటల వరకూ సిరిసిల్ల నియోజకవర్గంలో 73.42 శాతం , వేములవాడ నియోజకవర్గంలో 70.17 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ స్టేషన్ల క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ కు తరలించి అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నారు.



**-పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, పరిశీలకులు**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు.కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సొన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు, ఎన్నికల వ్యయ పరిశీలకులు జి. మణిగండసామి లు పరిశీలించారు.

**-పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్**

పోలింగ్ సరళిని ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ మానిటరింగ్ చేశారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పోలింగ్ సజావుగా జరిగేలా మార్గదర్శనం చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో పాటు అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రం 159 లో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వేములవాడ లోని చింతల టానా, నాంపల్లి లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

**- పోలింగ్ సరళిని సమీక్షించిన అభ్యర్థులు**

సిరిసిల్ల నియోజకవర్గంలో పోలింగ్ సరళిని అభ్యర్థులు సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం మంత్రి, సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ పట్టణంలోని గీతా నగర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బైక్ పై పట్టణంలోని జడ్పీ పి ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, బిజెపి అభ్యర్థి రాణీ రుద్రమ, ఇండిపెండెంట్ అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్, ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి పత్తిపాక సురేష్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా 95వ పోలింగ్ కేంద్రంలోని ఈవీఎంలు మొరాయించడంతో కాసేపు పోలింగ్ నిలిచిపోయి ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ సమయం ముగిసిన ఓటర్లలో చైతన్య పెరగడంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమయం గీసిన ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో 6-00 గంటల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆది శ్రీనివాస్ స్వగ్రామమైన రుద్రంగిలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వియడంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీలను అమలు ప్రజలను ఆకర్షించిందని అన్నారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్న ఆకాంక్షతో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గ చూపారని సంపూర్ణ విశ్వాసం కలుగుతుందన్నారు. ఈనెల 3వ తేదీన జరిగే లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ లో కార్పొరేట్ శక్తులు డబ్బును వెదజల్లిన ఓటర్లు మాత్రం కాంగ్రెస్ వైపే మొగ్గ చూపారు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని టిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసరావు, బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్, రావు బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ గోలిమోహన్ పరిశీలించారు. రుద్రంగి మండల 7 పోలింగ్ కేంద్రాలు ఎన్నికల అధికారిని నిర్వహించగా రుద్రంగిలో మొత్తం 8288 ఓట్లు ఉండగా 6205 ఓట్లు పోలేనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం మీద మండలంలో 74.86 శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రాలను డిఎస్పి నాగేంద్ర చారి, సీఐ కిరణ్ కుమార్, పర్యవేక్షించగా ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ముగిసింది. మండలంలో 37,880 ఓట్ల కు గానూ 30 వేల 598 ఓట్లు పోలయ్యాయి.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

## పటిష్ట బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కి ఈ వి ఎం ల తరలింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ 3000 మంది పోలీస్, కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవిఎంలను పట్టిష్ట బందోబస్తు మధ్య రిసెప్షన్ సెంటర్ నుంచి స్ట్రాంగ్ రూమ్ అయిన %ఎ=ఖ% కాలేజీకి తరలించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో %దీూఖీ%, రాష్ట్ర సాయుధ బలగాలు, మరియు సివిల్ పోలీసు అధికారులు, సిబ్బందితో స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు.







# ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

**సూర్య, శంకరపట్నం**

మానకొండూర్ అసెంబ్లీ ఎన్నికలు గురువారం శంకరపట్నం మండలంలో ప్రశాంతం జరిగాయి. పోలీసులు భారీ బందోబస్తు పోలింగ్ బూతుల వద్ద ఏర్పాటు చేశారు. మానకొండూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు రసమయి బాలకిషన్, నిషాని రామచందర్, ఆరేపల్లి మోహన్, కవ్వంపల్లి సత్యనారాయణ, తదితరులు పోటీ చేశారు. గజ్వేల్లి నియోజకవర్గం స్థానంలో పోటీ చేస్తున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కని సంజయ్ కుమార్ మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఓటు ను వినియోగించుకున్నారు. యుసిసిఆర్ఐఎంఎల్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గద్దపాక గ్రామానికి చెందిన యువరాజు గ్రామంలో ఓటును వినియోగించుకున్నారు. పై ఇద్దరు ఈ మండల వాసులు కావడంతో ఇక్కడ ఓటును వినియోగించుకున్నారు. గ్రామాల్లో 70 సంవత్సరాల వృద్ధురాలు, 75 సంవత్సరాల వృద్ధులు కూడా ఓటును వినియోగించుకున్నారు.






కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బారులు తీరిన మహిళలు



సూర్య రాజన్న సిరిసిల్ల

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

సూర్య, రాజన్న సిరిసిల్ల.



సిరిసిల్లలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



స్వగ్రామం కొలనూర్ లో ఓటు వేసిన డిపిఆర్ఓ మామిండ్ల దశరథం



ఓటు హక్కు వినియోగించుకున్న పట్టణ సీఐ ఉపేందర్ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి దంపతులు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన బిఎస్పి అభ్యర్థి పిట్టల భూమేష్



వేములవాడలో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్స్



సిరిసిల్లలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బి ఆర్ ఎస్ అభ్యర్థి తారక రామారావు



రుద్రంగి మండల కేంద్రంలో పోలింగ్ సర్వేలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు



ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకునితో మంత్రి కేటీఆర్



లింగంపేటలో బిజెపి నాయకుని ఇంటి ముందు మహిళల ఆందోళన





రంగంపేట గ్రామంలో ఓటు హక్కును వినియోగించడానికి వస్తున్న వృద్ధ దంపతులు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువకులు



కరీంనగర్లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ కుటుంబం



ఓటు హక్కు వినియోగించుకున్న కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులు



ఓటు హక్కు వినియోగించుకున్న మానకొండూరు కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ



ఓటు హక్కు వినియోగించుకున్న ఈటల రాజేందర్ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న కొప్పుల ఈశ్వర్ దంపతులు



కుటుంబ సమేతంగా ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న ఇండిపెండెంట్ అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి అభ్యర్థి



ఓటు హక్కు వినియోగించుకున్న మానకొండూర్ బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్



బీఆర్ఎస్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ వారి ఓట్ ని వేశారు..



కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు ఫ్యామిలీ



ఓటు హక్కు వినియోగించుకున్న పాడికౌశిక్‌రెడ్డి



ఓటు వేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న ఆది శ్రీనివాస్



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి